## 93 శాతం ట్యాక్స్ వసూలు



సమస్యలను అడిగి తెలుసుకుంటున్న మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్

నర్సాపూర్, మార్చి 31: నర్సాపూర్ మున్సిపాలిటీలో గతాన్ని మించి 93 శాతం ట్యాక్స్ వసూలు చేసినట్లు మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ తెలిపారు. 93 శాతం ట్యాక్స్ వసూలు చేసిన మున్సిపల్ మేనేజర్, ఆర్ఐ, బిల్ కలెక్టర్లకు, వార్డు ఆఫీసర్లకు సహకరించిన సిబ్బందికి అభినందించారు. మున్సిపల్ పరిధిలోని 3వ వార్డులో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దావూద్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

### బీజేపీ మండల కమిటీ

చిలిపిచెడ్, మార్చి 31: మండలంలోని బీజేపీ ప్రధాన కార్యదర్శులుగా లస్కర్ వెంకటేశం, కొర్పోల్ సత్యనారాయణ నియమించినట్లు మండల అధ్యక్షుడు రామగౌని శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. ఉపాధ్యక్షులుగా గౌండ్ల శివకుమార్ గౌడ్, కురుమ శివశంకర్, కార్యదర్శిగా బోర్రోనోల్ల మహేందర్, ఎస్టీ మోర్చా మండలాధ్యక్షుడిగా నునావత్ రమేశ్‌నాయక్‌ను జిల్లా బీజేపీ కార్యదర్శి నాగరాజు నియమించినట్లు పేర్కొన్నారు.

### దళితుడిపై దాడి హేయమైన చర్య

రామాయంపేట, మార్చి 31: నిజాంపేట మండలానికి చెందిన దళితుడిపై దాడి చేయ డం హేయమైన చర్య అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పొట్టిగిని శంకర్ అన్నారు. ఆదివారం రామాయంపేటలో వారు మాట్లాడారు. తన భూమిని అక్రమంగా కాజేశారని అడిగిన పాపానికి బాధితుడిపై దాడి చేశారాన్నారు. ఈ విషయంలో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వారితో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గర్గుల శ్రీనువాస్, కొమ్మాట సుధాకర్, మద్దూరి రాజేందర్, రమేశ్, సంజీవ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ తెచ్చిన కరువు

- అమలు కాని ఆరు గ్యారెంటీలు
- రుణమాఫీ పేరిట ఆగం చేసిండ్రు
- రఘునందన్‌రావు మాయమాటలు నమ్మరు
- బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు



నిజాంపేటలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

నిజాంపేట, మార్చి 31: అబద్దపు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంతోనే కరువు వచ్చిందని, కరెంట్ కష్టాలు ప్రారంభమయ్యాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ఆదివారం నిజాంపేటలోని రేణుకా ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ నీళ్లు, కరెంట్ నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. తెలంగాణలో కరువు తండావిస్తున్నదన్నారు. 100 రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తానన్నా ఆరు గ్యారెంటీలు అటకెక్కాయని ధ్వజమెత్తారు. డిసెంబర్ 9న రూ.2 లక్షల రుణమాఫీ అంటూ హామీ ఇచ్చిన కాంగ్రెస్ అన్నదాతలను పూర్తిగా ఆగం చేసిందన్నారు. ఇంటికో ఎండ్ల బండి, ఎండ్లు ఇస్తానన్నా హామీతోపాటు ఎమ్మెల్యేగా గెలువడానికి అబద్ధపు హామీలు ప్రకటించిన రఘునందన్‌రావు గెలిచినంక ఏ ఒక్కటీ నేరవేర్చలేదన్నారు. దీంతో దుబ్బాక ప్రజలు 57 వేల ఓట్ల మెజార్టీతో కొత్త ప్రభాకర్‌రెడ్డిని గెలిపించుకుని తగిన గుణపాఠం చెప్పారన్నారు. రఘునందన్‌రావు మాయమాటలను ఎవరూ నమ్మే స్థితిలో లేరన్నారు. వరి వేస్తే రూ.500 బోనస్ ఇస్తునన్నా రేవంత్‌రెడ్డి మాటలు బోగాస్‌గా మిగిలాయని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పి.వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

**సమావేశం ప్రారంభంలోనే కరెంట్ కట్**

సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతుండానే కరెంట్ పోయింది. ఈ విషయం తెలుసుకున్న ఫంక్షన్ హాల్ సిబ్బంది వెంటనే జనరేటర్‌ను ఆన్ చేసి సమావేశం అయ్యే వరకు కొనసాగించారు.



**ఎల్లవేళాల ప్రజలకు అండగా ఉంటా..**
**★ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి**

ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేకుండా రూ.100 కోట్లతో పీవీఆర్ ట్రస్టు ఏర్పాటు చేసి ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పి.వెంకట్రామిరెడ్డి అన్నారు. గత ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ సైనికులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మెదక్ మాజీ ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తిరుపతిరెడ్డి, ఎంపీపీ సిద్ధిరాములు, వైస్ ఎంపీపీ అందె ఇందిరా, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీలు బాల్‌రెడ్డి, సురేశ్, పీఏసీఎస్ చైర్మన్లు కొండల్‌రెడ్డి, బాపురెడ్డి, కోఆప్షన్ సభ్యుడు గౌస్, గ్రామాధ్యక్షుడు నాగరాజు, కార్యకర్తలు ఉన్నారు.


## రైస్‌మిల్లును ప్రారంభించిన ఎమ్మెల్యే



నస్కల్‌లో రైస్‌మిల్లును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు

నిజాంపేట, మార్చి 31: మండలంలోని నస్కల్ గ్రామ శివారులో కొత్తగా నిర్మించిన రైస్‌మిల్లును మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు ఆదివారం ప్రారంభించారు. అనంతరం నిజాంపేటలో ఓ ప్రైవేట్ దవాఖానను ప్రారంభించారు. ఎమ్మెల్యే రోహిత్‌రావు వెంట నాయకులు యాదగిరి, నసీరోద్దిన్, మహేందర్, నరేందర్, మారుతి, లక్ష్మణ్, వెంకటేశ్‌గౌడ్, శ్రీకాంత్‌గౌడ్, శ్రీకాంత్, అజయ్, ప్రశాంత్, ముత్యంరెడ్డి, సత్యనారాయణరెడ్డి, రవీందర్‌రెడ్డి, మంగ్యానాయక్, జితేందర్, రాములు ఉన్నారు.

## పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలి



రాతిపై ఉన్న చిత్రాలను ఫొటో తీస్తున్న ప్రవీణ్‌రాజ్

వెల్దుర్తి, మార్చి 31: మండలంలోని హస్తాల్‌పూర్ గ్రామ శివారులో వెలిసిన లక్ష్మీనరసింహస్వామి ఆలయ పరిసర ప్రాంతాలు ఆహ్లాదకరంగా ఉన్నాయని, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తే పర్యాటక కేంద్రంగా మారుతుందని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రొఫెసర్ కేపీ రావు అన్నారు. యోగి వేమన యూనివర్సిటీ, కడప పరిశోధక విద్యార్థి ప్రవీణ్‌రాజ్‌తో కలిసి ఆదివారం ఈ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలయ పరిసర ప్రాంతాల్లో గుట్ట బండరాళ్లపై ఎరుపు రంగుతో జంతువులు, మనుషుల బొమ్మలు, చంద్రుడు, సూర్యుడు వంటి చిత్రాలను చిత్రీకరించారని, వీటిని పరిశీలించి ఫొటోలు తీశామన్నారు. ఫొటోలను ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌కు అనుసంధానం చేసి చిత్రాలపై పరిశోధన చేస్తున్నట్లు తెలిపారు. వీరి వెంట గ్రామస్తులు విష్ణు, రాజు ఉన్నారు.


## ఘనంగా ప్రతిష్ఠాపనోత్సవాలు

- రుక్మాపూర్‌లో వనదుర్గ పెద్దమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన

చేగుంట, మార్చి 31 : మండలంలోని రుక్మాపూర్‌లో నిర్మించిన వనదుర్గ పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. ఆదివారం స్థాపిత దేవతా హోమం, చండీ హోమం, ధాన్యాదివాసం, శయ్యాదివాసం, ఫలాదివాసం, పుష్పాదివాసం నిర్వహించారు. ప్రతి ఇంటి నుంచి బియ్యం తీసుకొచ్చారు. సోమవారం అమ్మవారి యంత్ర, విగ్రహ ప్రతిష్ఠ, కల్యాణం, అన్నదానం, ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాల వితరణ, పోచమ్మకు బోనాల సమర్పణ ఉంటుందని రెడ్డిపల్లి సొసైటీ చైర్మన్, ముదిరాజ్ నేత మ్యాకల పరమేశ్, ఎంపీటీసీ లతానందం తెలిపారు. ముదిరాజ్ సంఘం పెద్దలు మ్యాకల మోహన్, భిక్షపతి, శ్రీరామ్ శివయ్యతోపాటు పలువురు ఏర్పాట్లు పరిశీలిస్తున్నారు. ఉత్సవాల్లో వివిధ గ్రామాలకు చెందిన ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.



చేగుంట : రుక్మాపూర్‌లోని వనదుర్గ పెద్దమ్మ తల్లి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు



చందాయిపేట : ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందజేస్తున్న ముస్లిం భక్తుడు మమ్మద్ రఫీ

**నల్ల పోచమ్మ ఆలయానికి ముస్లిం భక్తుడు రూ.51వేల విరాళం**

చేగుంట మండలంలోని చందాయిపేటలో నల్లపోచమ్మ ఆలయాభివృద్ధికి రూ.51 వేల విరాళాన్ని చేగుంటకు చెందిన ముస్లిం భక్తుడు మహ్మద్‌రఫీ అందజేశారు. అనంతరం ఆలయంలో మర్రి, రావి, మేడి, ఉసిరి, తులసీ, వేప, పత్రితోపాటు వివిధ రకాల దేవతా మొక్కలు నాటారు. నల్లపోచమ్మ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠ, యంత్ర ప్రతిష్ఠ, పూజలు, హోమం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బైండ్ల బాలరాజు, సిద్ధిరాములు, కిష్టయ్య, స్వామి, ప్రవీణ్, మహేశ్, నాగరాజు, శేఖర్, ప్రసాద్, శరవయ్య, సాయిబాబా, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## అసైన్డ్ రైతులకు రుణాలివ్వాలి



సోమక్కపేట పీఏసీఎస్‌లో మాట్లాడుతున్న చైర్మన్ ధర్మారెడ్డి, సభ్యులు

- సోమక్కపేట పీఏసీఎస్ సర్వసభ్య సమావేశంలో చైర్మన్ ధర్మారెడ్డి

చిలిపిచెడ్, మార్చి 31: పట్టా భూమి కలిగిన రైతులకు సొసైటీలో రుణాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని పీఏసీఎస్ చైర్మన్ ధర్మారెడ్డి అన్నారు. మండలంలోని సోమక్కపేట సొసైటీలో ఆదివారం ధర్మారెడ్డి అధ్యక్షతన సాధారణ సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీలో రైతులకు క్రాప్ లోన్లు కాకుండా మల్టీపర్పస్ లోన్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. క్రాఫ్, ఎల్‌టీ లోన్లలో భాగంగా పట్టా ఉన్న ప్రతి రైతుకు టూవీలర్, ట్రాక్టర్, వరి కోత హార్వెస్టర్, బర్రె, గొర్రెలకు లోన్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. శీలంపల్లి గేటు వద్ద నున్న పెట్రోల్ పంపు లీజుకు ఇవ్వడానికి డైరెక్టర్లు తీర్మానించారన్నారు. రెండెకరాల భూమి కలిగిన రైతులు ఇల్లు నిర్మించుకోవడానికి రూ.10లక్షలు రుణాలు ఇస్తామన్నారు. పురుగు మందు పిచికారీ చేయడాని రెండు డ్రోన్లు కొనుగోలు చేయాలని రైతులను కోరారు.

**రుణమాఫీ ఎప్పుడు చేస్తారు**

కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షల రుణమాఫీని ఒకే దఫాలో మాఫీ చేస్తామన్నా మాట ఏమైంది పీఏసీఎస్ చైర్మన్ ధర్మారెడ్డి, వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి అన్నారు. సోమక్కపేట పీఏసీఎస్ సమావేశంలో వారు మాట్లాడారు. రుణమాఫీతోపాటు ఈ సీజన్‌లో క్వింటాల్ ధాన్యానికి రూ. 500 బోనస్ ఇవ్వాలని కోరారు. సమావేశంలో పీఏసీ ఎస్ సీఈవో పోచయ్య, డైరెక్టర్లు విఠల్, సు భాష్, పోచయ్య, రైతుబంధు సమితి మాజీ మండలాధ్యక్షుడు రాజిరెడ్డి, మండల పరిషత్ కోఅప్షన్ సభ్యుడు షఫియొద్దీన్, రైతుబంధు సమితి జిల్లా మాజీ సభ్యుడు సయ్యద్ హుస్సేన్, నాయకులు బాల్‌రెడ్డి, విఠల్, పోచయ్య తదితరులు ఉన్నారు.

## పూర్వవిద్యార్థుల సమ్మేళనం

చేగుంట, మార్చి 31 : నార్సింగిలో మహర్షి దయానంద గురుకులానికి చెందిన 1999 బ్యాచ్ పూర్వవిద్యార్థుల సమ్మేళనం తూప్రాన్‌లోని వనం రిసార్ట్‌లో ఆదివారం నిర్వహించారు. 25 ఏండ్లు తర్వాత అప్పటి విద్యార్థులు మళ్లీ కలుసుకున్నారు. సమ్మేళనంలో ప్రిన్సిపాల్ సత్యనారాయణ, టీచర్లు కేశవనారాయణ, బాలరాజు, వేణుగోపాల్, కృష్ణారావు, నాగచందర్, నయీం, నరేందర్‌రావు, నరేందర్, శివశంకర్, పూర్వవిద్యార్థులు మల్లికార్జున్‌రెడ్డి, రాజేశ్, అమరేందర్, శ్రీనివాస్, శివుడు, సంతోష్‌కుమార్, రోహన్, సతీష్‌కుమార్, అనిల్, మహేశ్, వినయ్, మల్లేశ్, సంతోష్, భూమేశ్, శశికాంత్, నాగరాజు, ప్రసాద్, నరేశ్, శ్రీనివాస్, వేణు, రజాక్, రమేశ్, దత్తత్రేయ, అంజయ్య, నర్సాగౌడ్, గంగాధర్, శివాజీ, సందీప్‌రెడ్డి, మంజుల, జయశ్రీ, పద్మ, స్వాతి, భారతి, కల్పన ఉన్నారు.




తూప్రాన్‌లో నార్సింగిలోని మహర్షి దయానంద గురుకులానికి చెందిన 1999 బ్యాచ్ పూర్వవిద్యార్థులు

## జన సంద్రంగా ఏడుపాయల



పూజలందుకుంటున్న వనదుర్గా మాత

పాపన్నపేట, మార్చి31: పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల ఆదివారం భక్తజన సంద్రంగా మారింది. వనదుర్గా భవానీ మాతను దర్శించుకునేందుకు పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఏడుపాయల్లోని వివిధ పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి దుర్గామాతను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు అమ్మవారికి ఒడిబియ్యం, కుంకుమార్చన, బోనాలు సమర్పించి మొక్కుకున్నారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ చైర్మన్ బాలాగౌడ్, ఈవో మోహన్‌రెడ్డి, రవివీర్‌కుమార్, సూర్య శ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, నర్సింహులు, వరుణాచారి తదితరులు ఏర్పాట్లు చేశారు. పండితులు పార్థివశర్మ, శంకరశర్మ, మురళీధర్, రాజశేఖర్ తదితరులు ప్రత్యేక పూజలు చేశారు. పాపన్నపేట ఎస్సై నరేశ్ తగిన బందోబస్తు చర్యలు చేపట్టారు.



ధ్వజ స్తంభం ఎదుట భక్తుల సందడి

# చర్చిల్లో భక్తిశ్రద్ధలతో ఈస్టర్ వేడుకలు

ప్రార్థనలు చేసిన క్రైస్తవులు

- మెదక్ చర్చిలో సిలువ ఊరేగింపుతో ప్రారంభమైన ఈస్టర్ వేడుకలు
- తెలంగాణ నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు
- యేసయ్య గీతాలతో మార్మోగిన చర్చి ప్రాంగణం

మెదక్ మున్సిపాలిటీ/ చిలిపిచెడ్/ నర్సాపూర్/ చేగుంట, మార్చి 31: ఈస్టర్ పండుగ పురస్కరించుకుని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మెదక్ మహా దేవాలయంలో (చర్చి) ఆదివారం తెల్లవారు జామున నుంచి ఈస్టర్ వేడుకలు కనులపండువగా ప్రారంభమయ్యా యి. గుడ్ ఫ్రై డే రోజు శిలువపై అసువులు బాసిన యేసు ప్రభువు మూడో రోజు సమాధి నుంచి భక్తులకు దర్శనమిస్తాడు. కాళ్లు, చేతులకు కొట్టిన మేకుల గాయాలను చూసి గుర్తెరిగి యేసయ్య లేచి వచ్చాడని ఆనందోత్సాహాలతో భక్తులు ఉప్పొంగిపోతారు. దీన్ని క్రైస్తవు లు ఈస్టర్ (పునరుత్థాన పండుగ)గా జరుపుకొంటారు. ఈస్టర్‌ను పురస్కరించుకుని రాష్ట్ర నలుమూలల నుంచి, ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి వందలాది మంది భక్తులు తరలివచ్చారు. వేలాది మంది భక్తులతో మెదక్ మహా దేవాలయం కిటకిటలాడింది.

**సిలువ ఊరేగింపుతో ప్రారంభమై..**

మెదక్ చర్చి ప్రెసిబేటరీ ఇన్‌చార్జి రెవరెండ్ శాంతయ్య ఆధ్వర్యంలో ఉదయం నాలుగున్నర గంటలకు సిలువ ఊరేగింపుతో ఈస్టర్ వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈస్టర్‌ను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సిలువకు మహిళలు పెద్దఎత్తున కొవ్వొత్తులు వెలిగించి స్మరించుకున్నారు. ఆరాధన దైవం, ప్రత్యేక ప్రార్థనల తో చర్చి ప్రాంగణం హోరెత్తింది. చర్చి గురువులు భక్తిసూక్తులు, భక్తి గీతాలు ఆలపించారు. కొందరు క్రైస్తవులు ఆప్తుల సమాధుల వద్ద కొవ్వొత్తులు వెలిగించి స్మరించుకున్నారు.



దైవ సందేశం చేస్తున్న ప్రెసిబేటరీ ఇన్‌చార్జి శాంతయ్య

**సిలువ వెలుగులో దేవుడి రక్షణ**
**★ ప్రెసిబేటరీ ఇన్‌చార్జి శాంతయ్య**

మరణాన్ని జయించి సజీవుడైన దేవుడు. యుగయుగాలకు సజీవుడై ఉండే యేసయ్య అని మెదక్ చర్చి ప్రెసిబేటరీ ఇన్‌చార్జి రెవరెండ్ శాంతయ్య అన్నారు. ఈస్టర్‌ను పురస్కరించుకుని ఉదయం ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని భక్తులకు దైవ సందేశం వినిపించారు. ఈ వేడుకల్లో చర్చి పాస్టర్లు, జైపాల్, శ్రీనివాస్, డేవిడ్, చర్చి కమిటీ సభ్యులు గంట సంపత్, జాన్సన్, గెలెన్, జాయ్‌ముర్రే, సువన్‌డగ్లస్, సంశాన్‌సందీప్, నోబుల్‌సన్ పాల్గొన్నారు.

**చిలిపిచెడ్ మండలంలో**

చిలిపిచెడ్ మండలంలోని చిట్కుల్ గ్రామ చర్చిలో ఈస్టర్ వేడుకలను ఘ నంగా నిర్వహించారు. ఈస్టర్‌ను పురస్కరించుకుని సిలువకు మహిళలు పెద్దఎత్తున కొవ్వొత్తులు వెలిగించి స్మరించుకున్నారు. ఆరాధన దైవం ప్రత్యేక ప్రార్థనలతో చర్చి ప్రాంగణంలో గురువుల భక్తిసూక్తల మధ్య భక్తి గీతాలను ఆలపించారు. కార్యక్రమంలో చర్చి పాస్టర్లు సంఘం సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

**పెద్దచింతకుంటలో నిత్యావసరాల పంపిణీ**

నర్సాపూర్ మండలంలోని పెద్దచింతకుంట గ్రామంలో లోగోస్ గాస్పెల్ మినిస్ట్రీస్ చర్చిలో నిరుపేద కుటుంబాలకు నిత్యావసరాలను పంపిణీ చేశారు. ఈస్టర్ వేడుకల అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో సభ్యురాలు లాజర్ దివ్య, నిర్వాహకులు హనోక్ కృష్ణ, హెబ్సిబా రేణుక తదితరులు పాల్గొన్నారు.

**పేదలకు నూతన వస్త్రాల పంపిణీ**

చేగుంట, నార్సింగి మండలంలోని పలు చర్చిల్లో ఈస్టర్ వేడుకలను క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. పేద కుటుంబాలకు నూతన వస్త్రాలు అందించి, ఈస్టర్ సందేశాన్ని అందించారు. ప్రార్థనల్లో పాస్టర్ ప్రభుదాస్, శాంసన్, అభిలాష్, సుధాకర్, సిద్ధిరాములుతోపాటు క్రైస్తవులు పాల్గొన్నారు.



మెదక్ చర్చిలో సిలువ వద్ద కొవ్వొత్తులు వెలిగిస్తున్న మహిళలు



నర్సాపూర్ : పెద్దచింతకుంటలోని చర్చిలో పేదలకు నిత్యావసరాలను పంపిణీ చేస్తున్న నిర్వహకులు హనోక్ కృష్ణ, హెబ్సిబా రేణుక



చేగుంట ఐవో చర్చిలో ప్రార్థనలు చేస్తున్న పాస్టర్లు ప్రభుదాస్,శాంసన్, క్రైస్తవులు



మెదక్ చర్చిలో జరిగిన ఈస్టర్ ప్రార్థనలకు హాజరైన క్రైస్తవులు



మెదక్ చర్చిలో భక్తుల సమక్షంలో సిలువ ఊరేగింపు

## బాధిత కుటుంబానికి 'వంటేరు' పరామర్శ



బాధిత కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

తూప్రాన్, మార్చి 31: తూప్రాన్ మున్సిపాలిటీలోని పోతరాజ్‌పల్లికి చెందిన సత్యనారాయణ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ తూప్రాన్ పట్టణ అధ్యక్షుడు సతీశ్‌చారి, నాయకులు ప్రభాకర్ రెడ్డి, రమేశ్ చారి, శంభు, ఐలయ్య, ఇమాన్యుయెల్, శ్రీనివాస్, అంజయ్య యాదవ్, పాపిరెడ్డి, రాజశేఖర్ తదితరులున్నారు.